క్లుప్తంగా...

రంజాన్ కానుకల పంపిణీ



అల్వాల్: అన్ని వర్గాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్లు జితేంద్రనాథ్, చింతల విజయశాంతి అన్నారు. ఆదివారం ఓల్డ్ అల్వాల్ అంబేద్కర్‌నగర్‌లోని మసీద్–ఏ–మదీనాలో ముస్లింలకు కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు ఎంఏ. ఖయ్యూం, అంజద్‌ఖాన్, షౌకత్‌అలీబేగ్, చాంద్‌ఖాన్ పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ...

మల్కాజిగిరి:మల్కాజిగిరి డివిజన్ కృపానంద్ అపార్ట్‌మెంట్స్ సమీపంలోని మజిద్‌లో ఆదివారం స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ రంజాన్ తోఫా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మోసిన్, మబ్బు, మజర్, రియాజ్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

రామంతాపూర్ : మహాత్మ జ్యోతిరావు పూలే సైరా సమితి ఆధ్వర్యంలో స్థానిక భరత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని సమితి అధ్యక్షులు గుర్రం మహేందర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రామంతాపూర్‌లోని వివిధ ప్రాంతాల్లో ఐదు చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సమితి సభ్యులు అనిల్ కుమార్, సురేష్, నరసింహ, లక్ష్మణ్, మురళీమోహన్, రవి, పూనమ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణలో భాగస్వాములు కావాలి

అల్వాల్: పారిశుద్ధ్య నిర్వహణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం అల్వాల్ రాజీవ్ వీకర్ సెక్షన్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు పక్కన చెత్త చెదారం వేయరాదన్నారు. ఇంటి ముందుకు వచ్చే చెత్త రిక్షాలోనే వ్యర్థాలు వేయాలన్నారు. కార్యక్రమంలో మంజుల, జ్యోతియాదవ్, షీలా, వెంకటేష్, శ్రీలత, నీత తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

గౌతంనగర్: జ్యోతినగర్ సంక్షేమ సంఘం, సన్‌షైన్ ఆసుపత్రి సంయుక్త అధ్వర్యంలో ఆదివారం స్థానిక కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిచిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన వైద్య శిబిరంలో బీపీ, షుగర్, ఆర్థో పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జ్యోతినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మనోజ్‌కుమార్, ఉపాధ్యక్షులు డాక్టర్ మూర్తి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి

గౌతంనగర్: సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి కలుగుతుందని సంఘ సేవకురాలు లక్ష్మీ, రాజు దంపతులు అన్నారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మిర్జాల్‌గూడలోని సెయింట్ అంథోని వృద్ధాశ్రమం, హనుమాన్ పేట్‌లోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆమె అన్నదానంతోపాటు పండ్లు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ రాజు దంపతులు మాట్లాడుతూ వయస్సు పైబడిన ఆనాథ వృద్ధులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో స్థానికులు కిట్టు పాల్గొన్నారు.

'నిజాం పాలనలో అంతా అరాచకమే'

మల్కాజిగిరి: తెలంగాణలో నిజాం పాలన అరాచకంగా కొనసాగిందని జాతీయ కవి కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం మల్కాజిగిరిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మల్కాజిగిరి ఆర్‌ఎస్‌ఎస్ భాగ్ నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో నైజాం విముక్త స్వాతంత్ర అమృతోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కసిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు చైతన్యం కాకూడదని నిజాం పాఠశాలలు ఏర్పాటు చేయకుండా విద్యను దూరం చేశారన్నారు. నిజాం పాలన అరాచకాలకు అంతులేకుండా పోయిందని నేటికి కొన్ని పల్లెల్లో సాక్ష్యాలుగా నిలిచాయన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా సంస్థానాన్ని విలీనం చేయకుండా మూర్ఖంగా వ్యవహరించారన్నారు.

పదవులున్నా పట్టించుకోరా?

- మంత్రిపై మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అసహనం
- మైక్ లాక్కున్న మంత్రి మల్లారెడ్డి
- సర్దిచెప్పిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బోడుప్పల్: బోడుప్పల్ బొమ్మక్ గంగయ్య కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన బోడుప్పల్ నగర పాలక సంస్థ బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మంత్రి మల్లారెడ్డి మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ తాను బీఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నా, తన కుమారుడు శరత్‌చంద్రారెడ్డికి జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఉన్నా పార్టీ సమావేశాలకు పిలవకుండా అవమానిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. కార్యకర్తల మనో భావాలను గుర్తించాలని, కమిటీలు సరిగ్గా వేయలేదని, కార్యకర్తలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతుండగానే మంత్రి మల్లారెడ్డి లేచి సుధీర్‌రెడ్డి చేతిలో మైక్ లాక్కున్నారు. ఇద్దరి మధ్య కూర్చున్న జిల్లా ఇన్‌చార్జి పల్లా రాజేశ్వర్‌రెడ్డి జోక్యం చేసుకుని వారికి సర్ది చెప్పారు. దీంతో మంత్రి మల్లారెడ్డి వద్ద ఉన్న మైక్‌ను రాజేశ్వర్‌రెడ్డి తీసుకుని సుధీర్‌రెడ్డికి ఇవ్వడంతో ఆయన మళ్లీ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

బదనాం చేసేందుకు ప్రయత్నం

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అధికార బీఆర్‌ఎస్ పార్టీని బదనాం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాయని పార్టీ జిల్లా ఇన్‌చార్జి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పార్టీ నేతలందరికీ సముచిత స్థానం కల్పించి గౌరవిస్తామని, మంచి కార్యక్రమాలు చేస్తూ బీఆర్‌ఎస్ పార్టీ ముందుకు వెళుతుందన్నారు. పార్టీల్లో చిన్నచిన్న పొరపొచ్చాలు ఉంటాయని వాటిని సర్దుకుపోతామన్నారు. మూడో సారి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలని మహిళలకు సూచించారు.



మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బోడుప్పల్ గులాబీమయం

బోడుప్పల్ నగర పాలక సంస్థ ఆదివారం గులాబీమయమైంది. బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా ఫ్లెక్సీలు, పార్టీ జెండాలు, తోరణాలతో కలకలలాడింది. కార్పొరేటర్లు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి తరలివచ్చారు. మౌలిక వసతులకు నిధులు కేటాయించాలని కార్పొరేటర్ రాసాల వెంకటేశ్ యాదవ్ మంత్రిని కోరారు. కార్పొరేటర్ కొత్త చందర్‌గౌడ్, పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి పులకండ్ల జంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వ నిధులు, మంత్రి ఫండ్ నుంచి బోడుప్పల్‌కు రూ 50 కోట్లు కేటాయించాలని విన్నవించుకున్నారు. బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సురభి వాణి తమ నిధుల నుంచి రూ 20లక్షల చొప్పున రోడ్ల అభివృద్ధికి మంజూరు చేయాలని కోరారు. అందుకు వారు సానుకూలంగా స్పందించారు.

వాచ్‌మెన్‌లా పని చేస్తా: మంత్రి మల్లారెడ్డి

తనకు రాజకీయ అనుభవం లేదని, అనుకోకుండా ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రిని అయ్యానని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. తనకు డబ్బుపై ఆశలేదని, భగవంతుడు అన్నీ ఇచ్చాడని, తనను గెలిపిన నియోజకవర్గ ప్రజలకు వాచ్‌మెన్‌లా సేవ చేస్తానన్నారు. తాను మంత్రి అయిన తర్వాత నాలుగేళ్లలో రెండేళ్లు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయని, మరో రెండేళ్లు కరోనాతో ఇబ్బందులు పడ్డామన్నారు. అయినా అన్ని విధాల నియోజవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. తన పిల్లలు మంత్రి కొడుకుల్లా కాకుండా జీవితాంతం ప్రజలకు సేవ చేస్తారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా...

రంజాన్ కానుకల పంపిణీ


కానుకలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్లు

అల్వాల్: అన్ని వర్గాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్లు జితేంద్రనాథ్, చింతల విజయశాంతి అన్నారు. ఆదివారం ఓల్డ్ అల్వాల్ అంబేడ్కర్‌నగర్‌లోని మసీద్‌-ఏ-మదీనాలో ముస్లింలకు కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు ఎంఏ. ఖయ్యూం, అంజద్‌ఖాన్, షౌకత్‌అలీబేగ్, చాంద్‌ఖాన్ పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ...

మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్ కృపానంద్ అపార్ట్‌మెంట్స్ సమీపంలోని మజిద్‌లో ఆదివారం స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ రంజాన్ తోఫా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మోసిన్, మబ్బు, మజర్, రియాజ్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

రామంతాపూర్ : మహాత్మ జ్యోతిరావు పూలే సైరా సమితి ఆధ్వర్యంలో స్థానిక భరత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని సమితి అధ్యక్షులు గుర్రం మహేందర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రామంతాపూర్‌లోని వివిధ ప్రాంతాల్లో ఐదు చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సమితి సభ్యులు అనిల్ కుమార్, సురేష్, నరసింహ, లక్ష్మణ్, మురళీమోహన్, రవి, పూనమ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణలో భాగస్వాములు కావాలి

అల్వాల్: పారిశుద్ధ్య నిర్వహణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం అల్వాల్ రాజీవ్ వీకర్ సెక్షన్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు పక్కన చెత్త చెదారం వేయరాదన్నారు. ఇంటి ముందుకు వచ్చే చెత్త రిక్షాలోనే వ్యర్థాలు వేయాలన్నారు. కార్యక్రమంలో మంజుల, జ్యోతియాదవ్, షీలా, వెంకటేష్, శ్రీలత, నీత తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



గౌతంనగర్: జ్యోతినగర్ సంక్షేమ సంఘం, సన్‌షైన్ ఆసుపత్రి సంయుక్త అధ్వర్యంలో ఆదివారం స్థానిక కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన వైద్య శిబిరంలో బీపీ, షుగర్, ఆర్థో పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జ్యోతినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మనోజ్‌కుమార్, ఉపాధ్యక్షులు డాక్టర్ మూర్తి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి

గౌతంనగర్: సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి కలుగుతుందని సంఘ సేవకురాలు లక్ష్మీ, రాజు దంపతులు అన్నారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మిర్జాల్‌గూడలోని సెయింట్ అంథోని వృద్ధాశ్రమం, హనుమాన్ పేట్‌లోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆమె అన్నదానంతోపాటు పండ్లు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ రాజు దంపతులు మాట్లాడుతూ వయస్సు పైబడిన ఆనాథ వృద్ధులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో స్థానికులు కిట్టు పాల్గొన్నారు.

'నిజాం పాలనలో అంతా అరాచకమే'

మల్కాజిగిరి: తెలంగాణలో నిజాం పాలన అరాచకంగా కొనసాగిందని జాతీయ కవి కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం మల్కాజిగిరిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మల్కాజిగిరి ఆర్ఎస్ఎస్ భాగ్ నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో నైజాం విముక్త స్వాతంత్ర అమృతోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కసిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు చైతన్యం కాకూడదని నిజాం పాఠశాలలు ఏర్పాటు చేయకుండా విద్యను దూరం చేశారన్నారు. నిజాం పాలన అరాచకాలకు అంతులేకుండా పోయిందని నేటికి కొన్ని పల్లెల్లో సాక్ష్యాలుగా నిలిచాయన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా సంస్థానాన్ని విలీనం చేయకుండా మూర్ఖంగా వ్యవహరించారన్నారు.

పదవులున్నా పట్టించుకోరా?

- మంత్రిపై మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అసహనం
- మైక్ లాక్కున్న మంత్రి మల్లారెడ్డి
- సర్దిచెప్పిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి


మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బోడుప్పల్: బోడుప్పల్ బొమ్మక్ గంగయ్య కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన బోడుప్పల్ నగర పాలక సంస్థ బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మంత్రి మల్లారెడ్డి మధ్య విబేధాలు మరోసారి భగ్గుమన్నాయి. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ తాను బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నా, తన కుమారుడు శరత్‌చంద్రారెడ్డికి జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఉన్నా పార్టీ సమావేశాలకు పిలవకుండా అవమానిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. కార్యకర్తల మనో భావాలను గుర్తించాలని, కమిటీలు సరిగ్గా వేయలేదని, కార్యకర్తలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతుండగానే మంత్రి మల్లారెడ్డి లేచి సుధీర్‌రెడ్డి చేతిలో మైక్ లాక్కున్నారు. ఇద్దరి మధ్య కూర్చున్న జిల్లా ఇన్‌చార్జి పల్లా రాజేశ్వర్‌రెడ్డి జోక్యం చేసుకుని వారికి సర్ది చెప్పారు. దీంతో మంత్రి మల్లారెడ్డి వద్ద ఉన్న మైక్‌ను రాజేశ్వర్‌రెడ్డి తీసుకుని సుధీర్‌రెడ్డికి ఇవ్వడంతో ఆయన మళ్లీ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

బదనాం చేసేందుకు ప్రయత్నం

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అధికార బీఆర్ఎస్ పార్టీని బదనాం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాయని పార్టీ జిల్లా ఇన్‌చార్జి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పార్టీ నేతలందరికీ సముచిత స్థానం కల్పించి గౌరవిస్తామని, మంచి కార్యక్రమాలు చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ముందుకు వెళుతుందన్నారు. పార్టీల్లో చిన్నచిన్న పొరపొచ్చాలు ఉంటాయని వాటిని సర్దుకుపోతామన్నారు. మూడో సారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలని మహిళలకు సూచించారు.

బోడుప్పల్ గులాబీమయం

బోడుప్పల్ నగర పాలక సంస్థ ఆదివారం గులాబీ మయమైంది. బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా ఫ్లెక్సీలు, పార్టీ జెండాలు, తోరణాలతో కలకలలాడింది. కార్పొరేటర్లు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి తరలివచ్చారు. మౌలిక వసతులకు నిధులు కేటాయించాలని కార్పొరేటర్ రాసాల వెంకటేశ్ యాదవ్ మంత్రిని కోరారు. కార్పొరేటర్ కొత్త చందర్‌గౌడ్, పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి పులకండ్ల జంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వ నిధులు, మంత్రి ఫండ్ నుంచి బోడుప్పల్‌కు రూ 50 కోట్లు కేటాయించాలని విన్నవించుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సురభి వాణి తమ నిధుల నుంచి రూ 20లక్షల చొప్పున రోడ్ల అభివృద్ధికి మంజూరు చేయాలని కోరారు. అందుకు వారు సానుకూలంగా స్పందించారు.

వాచ్‌మెన్‌లా పని చేస్తా: మంత్రి మల్లారెడ్డి

తనకు రాజకీయ అనుభవం లేదని, అనుకోకుండా ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రిని అయ్యానని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. తనకు డబ్బుపై ఆశలేదని, భగవంతుడు అన్నీ ఇచ్చాడని, తనను గెలిపిన నియోజకవర్గ ప్రజలకు వాచ్‌మెన్‌లా సేవ చేస్తానన్నారు. తాను మంత్రి అయిన తర్వాత నాలుగేళ్లలో రెండేళ్లు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయని, మరో రెండేళ్లు కరోనాతో ఇబ్బందులు పడ్డామన్నారు. అయినా అన్ని విధాల నియోజవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. తన పిల్లలు మంత్రి కొడుకుల్లా కాకుండా జీవితాంతం ప్రజలకు సేవ చేస్తారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్ పాల్గొన్నారు.

చర్మ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


చర్లపల్లి జైల్‌లో చర్మ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కుషాయిగూడ: చర్మ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ డెర్మటాలజిస్ట్స్, వెనిరియాలజిస్ట్స్ అండ్ లెప్రోలాజిస్ట్స్ జాతీయ ఈసీ కోఆర్డినేటర్ డాక్టర్ భూమేష్‌కుమార్ ఖైదీలకు సూచించారు. ఆదివారం ఐఏడీవీఎల్ ఆధ్వర్యంలో చర్లపల్లి కేంద్ర కారాగారంలో చర్మ వ్యాధులపై ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఖైదీలకు చర్మ సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించారు. చర్మ వ్యాధుల బారిన పడ్డ ఖైదీలకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఐఏడీవీఎల్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ అనూప్‌కుమార్ లాహిరి, మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్. రమేష్, డాక్టర్ ఇందిర, డాక్టర్ సుధారాణి తదితరులు ఖైదీలను పరీక్షించారు. కార్యక్రమంలో జైల్ పర్యవేక్షణాధికారి సంతోష్‌కుమార్ రాయ్, ఉప పర్యవేక్షణాధికారి కృష్ణమూర్తి, జైల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేష్, సిబ్బంది రామకృష్ణ, పరుశరాములు పాల్గొన్నారు.

కార్మిక బాంధవుడు అంబేడ్కర్


అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

అల్వాల్: బాబాసాహెబ్ అంబేడ్కర్ ఉద్యోగ, కార్మిక వర్గాల బాంధవుడని కమర్షియల్ టాక్స్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుడు పురం కన్నయ్య అన్నారు. ఆదివారం లోతుకుంటలోని బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలవేసే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఉద్యోగులు, కార్మికుల కోసం ఎన్నో హక్కులు అధికారాలు కల్పించారన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఆస శ్రీరాములు, అనంతరాజు, అశిష్, అల్వాల్ జేఏసీ నాయకులు సురేందర్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్, సీనియర్ జర్నలిస్టు బందారు రాజు తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే అధికారం సాధ్యం


'మాటా- ముచ్చట' కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

ఉప్పల్: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తేవడమే లక్ష్యంగా కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ మేకల భారతి గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ కార్యకర్తలు, నాయకులతో ఆయన 'మాట-ముచ్చట' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉప్పల్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని కోరారు. కాంగ్రెస్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి, టీపీసీసీ ప్రతినిధులు మేకల శివారెడ్డి, తోఫిక్, టీపీసీసీ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి, దుబ్బ నర్సింహారెడ్డి, బోరంపేట కృష్ణ, అంజిరెడ్డి, రాఘవరెడ్డి, తదిత రులు పాల్గొన్నారు.

చెత్త లారీ ఢీకొని యువకుడి దుర్మరణం


శశిధర్ మృతదేహం

కుషాయిగూడ: జీహెచ్ఎంసీ చెత్త లారీ ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ ఉపేందర్ యాదవ్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.. విజయవాడకు చెందిన కొప్పిసెట్టి శశిధర్ (24) నగరానికి వలస వచ్చి కుషాయిగూడలో నివాసం ఉంటూ చర్లపల్లిలోని ఓ చాక్లెట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఆదివారం ఈసీఐఎల్ ఎక్స్ రోడ్డు నుంచి కుషాయిగూడ వైపు బైక్‌పై వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన జీహెచ్ఎంసీ చెత్త లారీ అతడిని ఢీకొంది. లారీ కిందపడ్డ శశిధర్‌ను సుమారు 20 మీటర్ల మేర లాక్కెళ్లడంతో తీవ్రంగా గాయపడిన అతను అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నారు.

దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాల ఏర్పాటు



కాప్రా: వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు బీఆర్ఎస్ సీనియర్ నేత, బీఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బీఎల్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో సైనిక్‌పురి చౌరస్తాలో ఆదివారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం వ్యాప్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చలివేంద్రాల్లో చల్లని మంచినీరు అందుబాటులో ఉంచేందుకు రిఫ్రిజిరేటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి బైరి నవీన్‌గౌడ్‌తో పాటుగా బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

స్పందించారు..అండగా నిలిచారు

- టింబర్ డిపో అగ్ని ప్రమాద బాధితులకు తక్షణ సాయం
- ఎమ్మెల్యే, మాజీ మేయర్ ప్రత్యేక చొరవ

కుషాయిగూడ: కుషాయిగూడ టింబర్‌డిపో అగ్ని ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి అండగా ఉంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ మేయర్ బొంతు రాంమోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. ఆదివారం వారు బాధిత కుటుంబాలను పరామర్శించారు. అధికారులు, టింబర్‌డిపో యజమాన్యంతో మాట్లాడి వారికి పరిహారం అందేలా చర్యలు తీసుకున్నారు. మృతుల కుటుంబానికి జీహెచ్ఎంసీ నుంచి గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి రూ.2 లక్షల చొప్పున రూ. 6 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఆపద్బంధు కింద రూ.50 వేల చొప్పున రూ.1.50 లక్షలు, టింబర్‌డిపో యజమాన్యంతో మాట్లాడి రూ. 25 లక్షలు నష్టపరిహారం అందేలా చూశారు. ప్రమాదంలో గాయపడిన వారికి రూ.25 వేల చొప్పున ఆర్థికసాయం అందేలా చర్యలు తీసుకున్నారు. మాజీ మేయర్ బొంతు రాంమోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి దంపతులు అంత్యక్రియల నిమిత్తం రూ. 20 వేలు తక్షణ సాయం అందజేశారు.

బాధితులకు పరామర్శ..

టింబర్‌డిపో అగ్నిప్రమాదంలో గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగ్రాతులను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ మేయర్ బొంతు రాంమోహన్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, కాంగ్రెస్ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.


ఒప్పంద పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి


ఆర్థికసాయం అందజేస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి


బాధితులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్..

ముస్లింల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ


ఇఫ్తార్‌విందులో పాల్గొన్న హోం మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

కుషాయిగూడ: రాష్ట్రంలో ముస్లింల సంక్షేమంపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు. ఆదివారం మాజీ మేయర్ బొంతు రాంమోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో చర్లపల్లి సిరి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు, గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ముస్లింల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమంలో ఎర్రోళ్ల శ్రీనివాస్, డిప్యూటి మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియోద్దీన్ మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, స్థానిక బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

చెరువుల అభివృద్ధికి చర్యలు


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సంక్షేమ సంఘం నాయకులు

మల్కాజిగిరి: మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని చెరువుల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే మైనంపల్లి తెలిపారు. ఆదివారం ఆనంద్‌బాగ్‌లోని క్యాంప్ కార్యాలయంలో బండచెరువు పరిసర కాలనీల అసోసియేషన్ ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు బండచెరువులో గుర్రపు డెక్క పేరుకుపోయిందని, మురుగునీటి కారణంగా దోమల బెడద తీవ్రమైందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. బండ చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ సంబంధిత అధికారులతో కలిసి చెరువులను పరిశీలిస్తామని వాటి అభివృద్ధితో పాటు దోమల బెడద నివారణకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. చెరువుల అభివృద్ధికి ప్రజల సహకారం కీలకమన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, మీనారెడ్డి, నాయకులు జగదీష్‌గౌడ్, జీఎన్వీ సతీష్ కుమార్, పిట్ల శ్రీనివాస్,గుండా నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు చెరువుల పరిశీలన

మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని బండచెరువు, సఫిల్‌గూడ చెరువు,ఆర్.కె.పురం చెరువు,చిన్నరాయిని చెరువు, కొత్త చెరువును స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్‌కుమార్ సోమవారం పరిశీలించనున్నారు.

'కేసీఆర్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి'

మల్లాపూర్: ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని జిల్లా ఇన్‌చార్జి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లారాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో ఆదివారం మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అధ్యక్షతన బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. బీజేపీయేతర పాలిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 90 లక్షల మందికి రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే నారపల్లి టూ ఉప్పల్ వరకు ఫ్లైఓవర్ పనులను పూర్తి చేయాలన్నారు. 10 వ తరగతి పేపర్ లీకేజీలో బండి సంజయ్ పాత్ర ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో మారో మారు విజయఢంకా మోగించేందుకు బీఆర్ఎస్ శ్రేణులు కలిసి కట్టుగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పల్లా కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తండా వాసుదేవ్‌గౌడ్, బీఆర్ఎస్ సీనియర్‌నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు


మందులు పంపిణీ చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మధు చారిటబుల్ ట్రస్ట్, కిమ్స్, సాధురం కంటి ఆస్పత్రి సౌజన్యంతో నాచారం బాబానగర్‌లోని సెయింట్ ఏంజెల్స్ హైస్కూల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాగిడి లక్ష్మారెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కళ్ల అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా ఉప్పల్ నియోజకవర్గంలో ట్రస్ట్ ద్వారా వైద్య శిబిరాలు, విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ, మహిళలకు ఉపాధి కల్పన, కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మేడల మల్లికార్జున్‌గౌడ్, హెచ్ఆర్. మోహన్, రాంరెడ్డి, నరసింహారెడ్డి, భద్రయ్య, ఆత్రు, తదితరులు పాల్గొన్నారు.

మసీదుల చుట్టు పరిసరాలను శుభ్రం చేయాలి


మాట్లాడుతున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

మల్లాపూర్: రంజాన్ పండుగ సందర్భంగా నాచారంలోని అన్ని మసీదుల ప్రాంగణాలు, చుట్టు పక్కల పరిసరాలను శుభ్రపర్చాలని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అన్నారు. ఆదివారం శానిటేషన్, ఎంటామాలజీ విభాగాలతో సమావేశం నిర్వహించారు. మసీదుల చుట్టు ఫాగింగ్, శానిటేషన్ సీవరేజ్ తదితర సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్‌శేఖర్, జవాన్ కృష్ణ, ఎఎస్ఎఫ్ ఏలు శ్యామల, నరేష్, రాజేష్, యాకస్వామి, ఎంటామాలజీ సూపర్‌వైజార్లు నరసింహ, పరమేష్, సీవరేజ్ సూపర్‌వైజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 500కే గ్యాస్ సిలిండర్


హిల్‌టాప్ కాలనీలో పర్యటిస్తున్న డీసీసీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్

గౌతంనగర్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ. 500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ అన్నారు. ఆదివారం ఆయన గౌతంనగర్ డివిజన్ పరిధిలోని హిల్‌టాప్ కాలనీ, జేఎల్ఎస్ఎస్‌నగర్, ఇందిరా నెహ్రూనగర్‌లో హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ మల్కాజిగిరిలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధే తప్ప అధికార ప్రభుత్వం చేసింది శున్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు టి. వెంకటేష్ యాదవ్, జీవన్‌రెడ్డి, యాదగిరి, ప్రవీణ్, భరత్, సతీష్, సాయిలు, గుత్తి రాంచందర్, శ్రీనివాస్‌గౌడ్, బికే. శ్రీనివాస్, సూర్యకుమార్, హరిశంకర్, షేక్, ఎండి ఆలీ, సానాది శంకర్ రెబ్బవాసు తదితరులు ఉన్నారు.

బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలి


సభ్యత్వ రసీదులను అందజేస్తున్న రఘుకిరణాచార్య

గౌతంనగర్: బ్రాహ్మణులు, అర్చక, పౌరోహిత్యానికే పరిమితం కాకుండా రాజకీయ, ఉద్యోగ, వ్యాపార రంగాల్లోనూ రాణించాలని రాష్ట్ర బ్రాహ్మణ సేవా వాహిని అధ్యక్షులు రఘుకిరణాచార్యులు అన్నారు. ఆదివారం వాణీనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఉచిత బ్రాహ్మణ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిచారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన ఆయన 500 మందికి సభ్యత్వ నమోదు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నిర్వహిస్తున్న పలు పథకాలపై అవగాహన కల్పించారు. బ్రాహ్మణులు సంఘటితంగా అన్ని రంగాల్లో సత్తా చాటాలన్నారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ రాజేశ్వరశర్మ, ప్రధాన కార్యదర్శి భాస్కర్ వజ్జల వెంకటేశ్వర శర్మ, మల్కాజిగిరి జోన్ అధ్యక్షులు కృష్ణమోహన్, నేరేడ్‌మెట్ డివిజన్ అధ్యక్షులు రాజశేఖర్ శర్మ, మహిళా వాహిని మల్కాజిగిరి జోన్ అధ్యక్షురాలు ప్రభ మధు, గౌతంనగర్ అధ్యక్షులు వర్ధిని తదితరులు పాల్గొన్నారు.